

కుప్పకూలిన టన్నెల్

(మొదటిపేజీ తరువాయి)

సీఎం దిగ్భ్రాంతి

దోమలపెంట ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్ట్ సొరంగ ప్రమాదంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాద సమాచారం తెలిసిన వెంటనే అధికారులను, మంత్రులను అప్రమత్తం చేశారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో సంఘటన స్థలానికి వెళ్లిన మంత్రులు జూపల్లి, ఉత్తమ్‌కుమార్ రెడ్డి సహాయక కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు.

సంఘటన జరగడం దురదృష్టకరం : మంత్రులు

ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు

ఎస్ఎల్‌బీసి టన్నెల్‌లో ఈ తరహా సంఘటన చోటు చేసుకోవడం దురదృష్టకరమని రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు అన్నారు. సంఘటనా స్థలిని పరిశీలించిన అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాబిన్ సంస్థకు చెందిన లెన్ మైనార్డ్ కూడా హాజరయ్యారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. సొరంగంలో చిక్కుకున్న మిగిలిన ఎనిమిది మందిని సురక్షితంగా కాపాడడం కోసం రాష్ట్ర ప్రభుత్వం సర్వశక్తులు ఒడ్డి పని చేస్తుందన్నారు. అందుకోసం ఇప్పటికే సింగరేణి రెస్క్యూ టీంలు రంగంలోకి దిగాయని, భారత ఆర్మీకి చెందిన రెస్క్యూ టీంలతో తాను, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడామని, ఈ రాత్రి వరకు ఆ టీం ఇక్కడికి చేరుకుంటుందని ఆయన వెల్లడించారు. ఉత్తరాఖండ్ రాష్ట్రంలో ఈ తరహా సంఘటన చోటు చేసుకున్నప్పుడు రంగంలోకి దిగి ప్రాణాపాయం లేకుండా కాపాడిన టీం ను కుడా రంగంలోకి దింపనున్నట్టు ఆయన తెలిపారు. నీటిపారుదల శాఖాధికారులు పరిస్థితులను ఎప్పటికప్పుడూ సమీక్షిస్తూ వారిని కాపాడేందుకు చేపడుతున్న చర్యలను పర్యవేక్షిస్తున్నామన్నారు. టన్నెల్ తవ్వకంలో రాబిన్ సంస్థ ప్రపంచ స్థాయిలో పేరెన్నికగన్నదన్నారు. ప్రమాదంలో చిక్కుకున్న ఆ ఎనిమిది మందిలో ప్రాజెక్ట్ ఇంజినీర్, సైట్ ఇంజినీర్‌తో పాటు ఇద్దరు మిషన్ ఆపరేటర్లు, నలుగురు వర్కర్లు ఉన్నారని ఆయన వివరించారు

అకస్మాత్తుగా లోపలికి నీరు...

టన్నెల్ తవ్వకాలు మొదలు పెట్టిన ఏజెన్సీ నిర్వాహకులు చెప్పే కథనం ప్రకారం అకస్మాత్తుగా లోపలికి నీరు, మట్టి 8 కిలోమీటర్ల మేర రావడంతో ఈ ప్రమాదం జరిగిందని భావించాల్సి ఉందని మంత్రి ఉత్తమకుమార్‌రెడ్డి తెలిపారు. రోజువారీగా పని మొదలు పెట్టినట్టే శనివారం ఉదయం 8 గంటలకు పని మొదలు పెట్టిన 30 నిమిషాలలోనే ఈ సంఘటన ఉత్పన్నమౌడంతో వెంటనే నిర్వాహకులు పనిని నిలిపి వేసి బయటకు రావడంతో పాటు వీలున్నంత వరకు సిబ్బందిని బయటకు తీసుకొచ్చారన్నారు.

వారు మాత్రమే బయటకు..

ఏదైతే టన్నెల్ బోర్ మిషన్ వద్ద పని మొదలు పెట్టారో అక్కడికి నీరు, మట్టి చేరుతుండడంతో పాటు ఒక్కసారిగా పెద్ద శబ్దం రావడంతో మిషన్ మీద ఉన్న వారు, వెనుక భాగంలో ఉన్న వారు బయటకు రాగలిగారని మంత్రి తెలిపారు. మిషన్ ముందు భాగంలో ఉన్న వారు అందులో చిక్కుకున్నారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.

జూన్ 2026లోగా పనుల పూర్తికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం

నల్లగొండ జిల్లాకు సాగు, తాగు నీరు అందించేందుకు శ్రీశైలం ఎడమగట్టు కాలువ సొరంగం ప్రాజెక్టును రూపొందించారు. 2005లో అప్పటి ప్రభుత్వం ప్రాజెక్టు పనులను ప్రారంభించింది. 60 నెలల్లో పనులు పూర్తి చేయాలని నిర్దేశించారు. శ్రీశైలం నుంచి నల్లగొండ జిల్లాకు 30 టీఎంసీల కష్టా జలాలను తరలించాలన్నది ఈ ప్రాజెక్టు ఉద్దేశం. అయితే టన్నెల్ బోరింగ్ మిషన్‌తో సొరంగం తవ్వకం చేపట్టగా సాంకేతిక సమస్యలు, వరద సమస్యలతో పనులు ఆగుతూ సాగుతున్నాయి. రి

కాగా, మొత్తం ఇన్ లెట్, అవుట్ లెట్ సొరంగాలు కలిపి 44 కిలోమీటర్లు తవ్వాల్సి ఉండగా.. 9.559 కిలోమీటర్ల తవ్వకం పనులు పెండింగ్‌లో ఉన్నాయి. ప్రస్తుతం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 2026 జూన్ వరకు పనులు పూర్తిచేయాలని నిర్దేశించింది. ప్రాజెక్టు అంచనాలను రూ.4,637 కోట్లకు పెంచారు. ఇప్పటిదాకా రూ.2646 కోట్లు ఖర్చుచేశారు. నల్లగొండలోని ఉదయ సముద్రం ప్రాజెక్టు కూడా ఈ ప్రాజెక్టులో అంతర్భాగం. కాగా, సొరంగం పనులు పూర్తి చేస్తే జిల్లాలో 3.41 లక్షల ఎకరాలకు సాగునీరు, 200 గ్రామాలకు తాగునీరు అందనుంది.

జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లే ప్రమాదం

వర్ధం పర్వతాలు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నాగార్‌కర్నూల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టుల నిర్మాణాలకు పూనుకోవడం స్వాగతిస్తున్నాం. అయితే, పనులు జరుగుతున్న ప్రదేశాల్లో సరైన జాగ్రత్తలు తీసుకోవడం లేదు. గతంలో ఎడమగట్టు విద్యుత్ ప్లాంట్‌లో చెలరేగిన మంటల వల్ల 9 మంది కార్మికులు చనిపోయారు. ఆ ప్రమాదం నుంచి అధికారులు, కాంట్రాక్టర్లు గుణపాఠం తీసుకుని మెరుగైన నిర్మాణాలు చేపట్టాలి. ఈ దిశగా చర్యలు తీసుకోకపోవడం వల్లే తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయి.

కార్మికులకు ఆదుకోవాలి సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మల్లేష్

దోమలపెంట ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంలో గల్లంతైన కార్మికులకు ఆదుకోవాలి. ఒక్కొక్కరికి రూ.50లక్షలు నష్టపరిహారం ఇవ్వాలి. ఘటన స్థలాన్ని సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు ఎండి.సయ్యద్, బి.రాములు, డి.శివకుమార్, ఏ.నిర్మల, ఎం.శంకర్ నాయక్ సందర్శించారు.

యాదాద్రిభువనగిరి జిల్లాలో బర్డ్‌ఫ్లూ కేసు నమోదు

- జిల్లా పశువైద్యాధికారి జానయ్య వెల్లడి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

యాదాద్రిభువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం నేలపట్ల గ్రామంలో పది రోజులు కింద కోళ్లు మృత్యువా తపడ్డాయి. వాటిని హైదరాబాద్‌లో ల్యాబ్‌లో పరీక్షలు నిర్వహించారు. బర్డ్‌ఫ్లూగా నిర్ధారణ అయ్యిందని జిల్లా పశువైద్యాధికారి జానయ్య శనివారం తెలిపారు. లోకల్ కోళ్లు, అలాగే బాయిలర్ కోళ్లు చాలా తక్కువగా ఉన్నాయన్నారు. ఈ ప్రాంతంలో శనివారం సాయంత్రం కిలోమీటర్ పరిధిలోని కోళ్లన్నింటినీ చంపేస్తున్నారని చెప్పారు. ఈ ప్రాంతం పరిధిలో పది కిలోమీటర్ల మేర సర్వలేన్స్ జోన్‌గా ప్రకటిం చామని తెలిపారు. కోళ్లన్నింటినీ పరీక్షించి.. పరీక్షల నిమిత్తం హైదరా బాద్‌కు పంపిస్తా మన్నారు. గ్రామంలో పోలీస్ పికెటింగ్, కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. నేలపట్ల పరిధిలో మొత్తం కిలోమీటర్ పరిధిలో ఐదు కోళ్ల ఫామ్స్ ఉన్నాయని చెప్పారు. ఆయా ఫామ్స్‌లోని కోళ్లను హైదరా బాద్‌కు పరీక్షలకు పంపిస్తామన్నారు. అయితే, చికెన్, గుడ్లు తినడం వల్ల ఎలాంటి హానీ జరగదన్నారు. సరిగా బాయిల్డ్ చేయాలని సూచించారు.

తెలంగాణ ప్రభుత్వము

కలెక్టర్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా వారి ప్రాథమిక ప్రకటన

ఫారం-VI

(చట్టం-30/2013లోని సెక్షన్ 11(1)లోని సబ్ రూల్-1 రూల్19 ప్రకారం జయశంకర్‌భూపాలపల్లి జిల్లా రాజపత్రం నెం. జె.ఎస్.జె./బిపాఎల్/ఎల్.ఎ/03/2025, తేది.25-01-2025 శ్రీయత జిల్లా కలెక్టర్, జయశంకర్‌భూపాలపల్లి వారి ఉత్తర్వుల నెం.జి/682/2025, తేది.25.01-2025 ఆర్.సి.నెం.టి/69/2024 తేది: -01-2025

ఈ దిగువన నిర్దిష్టపరిచిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం, జాదరావుపేట్ గ్రామ శివారులోని విస్తీర్ణం ఎ. 05-16 గుంటల గల భూమి ప్రజా ప్రయోజనం నిమిత్తం అనగా కాళేశ్వరం ఎత్తిపోతల పథకం గూడూరు(పెద్దచెరువు) నిల్వ సామర్థ్యాన్ని పెంచేందుకు గూడూరు (పెద్దచెరువు) ట్యాంక్ బండ్‌ను మరియు మెరుగైన బండ్ సెక్షన్ విస్తరించడం అవసరమైయున్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం/ జిల్లా కలెక్టర్ జయశంకర్ భూపాలపల్లి గారు భావించినందున భూ సేకరణ సముచిత పరిహరము మరియు పారదర్శకత, పునరావాస హక్కు పునరావాస చట్టం 2013 మరియు సవరణ చట్టం 2016 పని సెక్షన్ 11(1) అనుసరించి ప్రకటన జారీచేయనైనది.

తదనుగుణముగా జిల్లా కలెక్టర్ జయశంకర్ భూపాలపల్లి గారు ఈ దిగువ నిర్దిష్ట పరిచిన విధంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాటారం మండలం, జాదరావుపేట్ గ్రామములోని పట్టా మరియు ప్రభుత్వ భూముల విస్తీర్ణము ఎ.05-16 గుంటల భూమి ప్రజా ప్రయోజనం నిమిత్తం అనగా కాళేశ్వరం ఎత్తిపోతల పథకం నిర్మాణము చేయుట కొరకు చేపట్టబడిన భూసేకరణ ప్రక్రియ ద్వారా ఈ క్రింది ప్రభావితమైన పట్టా మరియు ప్రభుత్వ భూమి/అసైన్ పట్టాకు నష్టము వాటిల్లినదాని నిమిత్తం ఈ దిగువ చూపిన భూమి అవసరము ఉన్నదని భావించినందున ప్రతిపాదిత భూమిని సేకరించు నిమిత్తము ప్రభుత్వముచే రూపొందించబడి, శాసనము ద్వారా ఆమోదించబడిన భూసేకరణ పునరుపాదిపునరావాస కల్పనలో, చట్టం పారదర్శకత మరియు హేతు బద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు-2013 ననుసరించి ఈ క్రింది ప్రకటన జారీ చేయనైనది.

ఇట్టి భూసేకరణలో భాగముగా చేపట్టదలచిన సామాజిక ప్రభావ అధ్యయన నివేదిక మరియు చాప్టర్ -2 ఆహార భద్రత పరిరక్షణ కొరకు మినహాయించుటకుగాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం(3) సవరణ చట్టం ఆర్.ఎఫ్.సి.టి.ఎల్.ఏ., ఆర్ మరియు ఆర్, యాక్టు 2016 (నం.21 ఆఫ్ 2017) ద్వారా నోటీపై చేయనైనది. కావున ఆర్.ఎఫ్.సి.టి.ఎల్.ఏ., ఆర్ మరియు ఆర్, యాక్టు 2013 లోని సెక్షన్ 10ఎ చట్టం పరిధిలో (ఇ)ని చాప్టర్-2 మరియు 3లోని అంశములను సామాజిక ప్రభావం అధ్యయన నివేధిక నుండి మినహాయించుటకు జి.వో.ఎమ్.ఎస్.నెం.47, తేది: 25-07-2017, ఇరిగేషన్ & సి.ఏ.డి (ఎల్.ఏ.ఆర్&ఆర్/2) డిపార్మెంట్ ద్వారా జారీ చేయనైనది.

కావున జయశంకర్ భూపాలపల్లి జిల్లా లోని కాటారం మండలములోని జాదరావుపేట్ గ్రామములోని భూముల విస్తీర్ణము ఎ. 05-16 గంటల భూమి యొక్క వివరములు, ఈ క్రింద చూపిన వానిని భూసేకరణ పనుల ప్రారంభ నిమిత్తం ప్రాథమిక నోటిఫికేషన్ ప్రకటన జారీ చేయనైనది.

షెడ్యూల్

గ్రామము: జాదరావుపేట్ మండలం: కాటారం జిల్లా: జయశంకర్‌భూపాలపల్లి

క్ర.సం	సర్వే నెం. ఎన్‌టీ ఆర్ ప్రకారంగా	భూమి స్వభావం (పట్టా/ ఇనాం/ ప్రభుత్వ	పూర్తి విస్తీర్ణం	పట్టాదారునిపేరు ధరణిరికార్డు/ ప్రకారంగా (తండ్రి,కూతురు/ భర్త	ఎండార్సుమెంట్ (మోకాసర్వే ప్రకారంగా (తండ్రి, కూతురు/భర్త	సర్వే విస్తీర్ణం మోకా సర్వే) ప్రకారంగా	చెట్ల నిర్మాణాలు	రిమార్క్
1	2	3	4	5	6	7	8	9
1	57	పట్టా	0-34	గొండ్ల ఐలయ్య (రాజయ్య)	గొండ్ల ఐలయ్య (రాజయ్య)	0-34	-	-
2				కంపె రవి (సమ్మయ్య)	కంపె రవి (సమ్మయ్య)		-	-
3				గొండ్ల చిన్నరాజయ్య (రాజయ్య)	గొండ్లచిన్నరాజయ్య (రాజయ్య)		-	-
4				ఎం.డి.ఖజమీయ (లాల్ మహ్మద్)	ఎం.డి.ఖజమీయ (లాల్ మహ్మద్)		- -	- -
5				కంపే కుమార్ (సమ్మయ్య)	కంపే కుమార్ (సమ్మయ్య)		-	-
6	59	పట్టా	0-31	చల్ల సొజన్య (రవీందర్)	చల్ల సొజన్య (రవీందర్)	0-31	-	-
7	61	కొనాయి జమా బంది	1-17	ఆత్మకూరిచేరాలు (కొమురయ్య)	ఆత్మకూరిచేరాలు (కొమురయ్య)	1-17	-	-
8				ఆత్మకూరి మహేర్ (కొమురయ్య)	ఆత్మకూరి మహేర్ (కొమురయ్య)		-	-
9				ఆత్మకూరిరాజయ్య (కొమురయ్య)	ఆత్మకూరి రాజయ్య (కొమురయ్య)		-	-
10				అనుమాల వెంకటమ్మ (శంకరయ్య)	అనమాల వెంకటమ్మ (శంకరయ్య)		-	-
11				అన్నాల శంకరయ్య (పెద్ద రాజయ్య)	అన్నాలశంకయ్య (పెద్ద రాజయ్య)		-	-
12				అనుమాల సుశీల (సత్తయ్య)	అనుమాల సుశీల (సత్తయ్య)		-	-
13				కొత్త చంద్రశేఖర్ (రాజయ్య)	కొత్తచంద్ర శేఖర్ (రాజయ్య)		-	-
14				అన్నాల తిరుపతి (చంద్రయ్య)	అన్నాల తిరుపతి (చంద్రయ్య)		-	-
15				అన్నాల సంపత్ (చంద్రయ్య)	అన్నాల సంపత్ (చంద్రయ్య)			
16				అన్నాల శంకరయ్య (పెద్ద రాజయ్య)	అన్నాలశంకరయ్య (పెద్ద రాజయ్య)		-	-
17				అన్నాల సత్తయ్య (రాజయ్య)	అన్నాల సత్తయ్య (రాజయ్య)		-	-
18				అనుమల నాగార్జున (సమ్మయ్య)	అనుమల నాగార్జున (సమ్మయ్య)		-	-
19	70	భారీజ్ భూతా	0-24	బద్ది రామయ్య (సమ్మయ్య)	బద్ది రామయ్య (సమ్మయ్య)	0-24	-	హజీ 2013 -14 ప్రకారం
20				బద్ది లక్ష్మిమల్లయ్య (సమ్మయ్య)	బద్దిలక్ష్మి మల్లయ్య (సమ్మయ్య)		-	-
21				బద్ది లచ్చయ్య (సమ్మయ్య)	బద్ది లచ్చయ్య (సమ్మయ్య)		-	-
22	13 8/1	గైరాన్	0-37	అబ్బుల్ మజీద్ (హమీద్)	అబ్బుల్ మజీద్ (హమీద్)	0.37	-	-
23	146	పట్టా	0-33	బండి బిరక్క (పర్వతలు)	బండి బిరక్క (పర్వతలు)	0-33	-	-
					మొత్తం	05-16		

ఇట్టి నోటిఫికేషన్ భూసేకరణ భూ నిర్వాసితుల పునరావాసం మరియు పునరుద్ధరణ చట్టం 2013 నెం. 30/2013 లోని సెక్షన్ 11(1) ప్రకారం సంబంధిత భూ యజమానులకు సరియైన భూ నష్టపరిహారం చెల్లించుటకు గాను నోటిఫికేషన్ జారీచేయనైనది. భూమి యొక్క ప్లాను మరియు వివరములు శ్రీయత జిల్లా కలెక్టర్, జయశంకర్ భూపాలపల్లి మరియు భూసేకరణ అధికారి మరియు స్పెషల్ డిప్యూటి కలెక్టర్, భూపాలపల్లి గారి కార్యాలయములలో ఉంచనైనది. సంబంధిత వ్యక్తులు ఏదైన పని దినములలో కార్యాలయ పనివేళలలో తనిఖి చేసుకోవచ్చును. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం/ శ్రీయత జిల్లా కలెక్టర్, జయశంకర్ భూపాలపల్లి గారు, స్పెషల్ డిప్యటి కలెక్టర్ గారిని మరియు వారి సిబ్బందిని ఇట్టి భూసేకరణ సంబందించి సెక్షన్ 12 ప్రకారం పైన తెలిపిన భూములలో ఏదైన ప్రదేశములో ప్రవేశించి సర్వే భూమి కొలతలు తీసుకొనుటకు మరియు ఇత్యాది పనులు చేపట్టడానికి అనుమతించనైనది.

సెక్షన్11(4) ప్రకారం భూసేకరణకు ప్రతిపాదించబడిన భూమి విషయములో శ్రీయత జిల్లా కలెక్టర్, జయశంకర్‌భూపాలపల్లి గారి అనుమతి లేకుండా ప్రాథమిక ప్రకటన జారిచేసిన తేది నుండి ఈ ప్రకటనలో ఉదహరించబడిన భూములకు సంబంధించి ఎటువంటి కొనుగోలు, అమ్మకం, తనఖా మొదలగు చర్యలు చేపట్టరాదు. భూ సేకరణ విషయములో సంబందించిన భూ యజమానులకు ఏదైన అభ్యంతరములు ఉన్న ఎదల చట్టంలో 15 విభాగం ప్రకారం శ్రీయత జిల్లా కలెక్టర్/ భూసేకరణ అధికారి మరియు స్పెషల్ డిప్యూటి కలెక్టర్ భూపాలపల్లి గార్లకు ఇట్టి ప్రకటన జారీ చేసిన (60) దినముల లోపల లిఖిత పూర్వకంగా తెలియజేయవలసి ఉంది.

సం/- భూసేకరణ అదికారి & స్పెషల్ డిప్యూటి కలెక్టర్ (ఎల్.ఎ) జయశంకర్ భూపాలపల్లి

సం/- అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జయశంకర్ భూపాలపల్లి

సం/- జిల్లా కలెక్టర్, జయశంకర్ భూపాలపల్లి

DIPR Ro.No.710/LA-PP/Advt/Pub/2024-25

రాష్ట్ర అప్పులపై సీఎం చెప్పినవన్నీ అబద్ధాలే

స్టేట్ స్టాటిస్టికల్ అట్లాస్ నివేదికే నిదర్శనం : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర అప్పులపై సీఎం రేవంత్ రెడ్డి చెబుతున్నవన్నీ పచ్చి అబద్ధాలేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై వాస్తవాలతో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క విడుదల చేసిన నివేదికే అందుకు నిదర్శనమని తెలిపారు. వాస్తవాలు తెలిపిన భట్టి పదవి ఉంటుందో, ఊడుతుందో అని అనుమానం వ్యక్తం చేశారు. శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. తల్లిలాంటి రాష్ట్రాన్ని క్యాన్సర్ వ్యాధితో పోల్చిన దుర్మార్గుడు సీఎం రేవంత్ రెడ్డి అనీ, కృష్ణా జలాల్లో న్యాయమైన వాటా కోసం కేంద్రాన్ని గట్టిగా ప్రశ్నిస్తే తన పదవి పోతుందనే భయంలో ఉన్నారని తెలిపారు. మోడీ తలకిందులుగా తపస్సు

చేసినా, రాహుల్ గాంధీ వంద జోడో యాత్రలు చేసినా మాజీ సీఎం కేసీఆర్ తీరుగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయలేరని తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం సాధికారికంగా విడుదల చేసిన నివేదిక గత 15 నెలలుగా సీఎం, మంత్రులు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని కొట్టిపారేసిందన్నారు. ఈ నివేదికతో కేసీఆర్‌కు మంచి పేరు వస్తుందని నివేదికను వెబ్‌సైట్ నుంచి తొలగించారని ఆరోపించారు. తలసరి ఆదాయంలో 2014లో రాష్ట్రం భారతదేశంలో 10వ స్థానంలో ఉంటే, 2023 నాటికి మొదటి స్థానానికి చేరిందని తెలిపారు. 2014-15లో దేశ తలసరి ఆదాయం సగటు రూ.86,000 ఉంటే తెలంగాణ తలసరి ఆదాయం రూ.1,24,000 ఉండేదన్నారు. ఈ నివేదిక ప్రకారం భారతదేశం మొత్తం సగటు కంటే రెండు రెట్లు ఎక్కువగా తెలంగాణ తలసరి ఆదాయం సగటు ఉందని చెప్పారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణలో సంపద ఎలా పెరిగింది ? ఎలా అభివృద్ధిలో పురోగమించింది? ఎలా దేశానికి ఆదర్శంగా మారిందో ఈ నివేదిక స్పష్టం చేసిందని తెలిపారు.

2013-14లో భారతదేశ జీడీపీలో తెలంగాణ వాటా 4 శాతంగా ఉంటే, కేసీఆర్ ముఖ్యమంత్రిగా దిగిపోయే సమయానికి అది పెరిగి 5.1 శాతంగా ఉందని చెప్పారు. ఆర్బీఐ నివేదిక ప్రకారం బీఆర్ఎస్ పాలించిన పదేండ్లలో స్టేట్ ఓన్డ్ ట్యాక్స్ రెవెన్యూలో భారతదేశంలోనే 88 శాతం సొంత ఆదాయ వనరులతో కేంద్రం మీద ఆధారపడకుండా తెలంగాణ అగ్ర భాగాన నిలబడిందన్నారు. 2014లో జీఎస్డీపీలో రూ.5 లక్షల కోట్లు కాగా, పదేండ్ల తర్వాత రూ.15 లక్షల కోట్లని చెప్పారు. కాళేశ్వరం, మిషన్ కాకతీయ తదితర సాగునీటి, సంక్షేమ పథకాలతో సంపద పెరిగిందని తెలిపారు. 2014లో 34 లక్షల ఎకరాల్లో 68 లక్షల టన్నుల వరి దిగుబడి ఉండగా, పదేండ్ల తర్వాత కోటి 18 లక్షల ఎకరాల్లో రెండు కోట్లా 60 లక్షల టన్నుల వరి దిగుబడి వచ్చిందని చెప్పారు. రాష్ట్ర ఆవిర్భావం నాటికి ఐటీ ఎగుమతులు రూ.57 వేల కోట్లు ఉంటే, 2023 నాటికి రూ.2 లక్షలా 41 వేల కోట్లకు, ఉద్యోగులు 3,23,000 నుంచి 10 లక్షలకు పెరిగారని తెలిపారు. 2014లో పర్ క్యాపిటా ఎనర్జీ వినియోగం 1,356 యూనిట్లు ఉంటే, 2023 నాటికి 2,349 యూనిట్లకు పెరిగిందన్నారు. దేశ జనాభాలో 2.8 శాతంగా ఉన్న తెలంగాణ 5.1 శాతం సంపదను దేశానికి అందిస్తుందంటే అది కేసీఆర్ ప్రభుత్వం చేసిన అద్భుతమైన పనితీరుకు నిదర్శనమని కేటీఆర్ తెలిపారు.

వడ్డీలు ఎవరి ఖాతాల్లోకి వెళుతున్నాయి?

2014లో తెలంగాణ ఆదాయంలో వడ్డీల శాతం 21.64 శాతం ఉంటే 2023 నాటికి 17.19 శాతానికి తగ్గించినట్టు కేటీఆర్ తెలిపారు. గత 10 నెలల కాలంలో వడ్డీల కోసం కాంగ్రెస్ సర్కారు రూ.26 వేల 56 కోట్లను కట్టిందనీ, ఉన్నదాని కంటే ఎక్కువ చెబుతున్న సీఎం రేవంత్ రెడ్డి ఆ వడ్డీలు ఎవరి ఖాతాల్లోకి వెళుతున్నాయో చెప్పాలని ప్రశ్నించారు. దమ్ముంటే రేవంత్ రెడ్డి పాలనపై అసెంబ్లీలో చర్చ పెట్టాలని సవాల్ చేశారు. హామీలు అమలు చేసిన దగ్గరే ఓట్లడగాలని డిమాండ్ చేశారు.

మోడీ ఆరోపించినా చర్యలెందుకు లేవు?

సీఎం రేవంత్‌రెడ్డి ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారని పీఎం మోడీ ఆరోపించినా కేంద్రం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని కేటీఆర్ ప్రశ్నించారు. అమత్ స్కాం తదితర స్కాంలపై కేంద్రానికి ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ సీఎం రేవంత్ రెడ్డికి రక్షణ కవచంగా నిలిచారని విమర్శించారు.

లక్ష రేషన్ కార్డులను తొలగించిన కాంగ్రెస్

బీఆర్ఎస్ హయాంలో 90 లక్షల రేషన్ కార్డులుంటే కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి వచ్చాక లక్ష రేషన్ కార్డులను తొలగించిందని కేటీఆర్ ఆరోపించారు. హైడ్రా లాంటి దిక్కుమాలిన విధానాలతో రూ.లక్షా 40 వేల కోట్ల అప్పు చేసి, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్‌లో రూ.18 వేల కోట్లు వస్తాయని అంచనా ఉంటే రూ.5 వేల కోట్లు కూడా రాలేదని విమర్శించారు. రేవంత్ రెడ్డి ఆదాయం పెరుగుతుంటే రాష్ట్ర ఆదాయం తగ్గిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిస్టర్డు ఆఫీసు: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం.క్యూ2, ఆరం క్యూపార్క్, జెన్ 4/1, టిటిసి, థాణె బేలాపూర్ రోడ్డు, ఘన్‌సోలి, నవి ముంబయి-400710.

స్వాధీనతా ప్రకటన

ఏదైతే, దిగువ సంతకందారైన **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తెలిసినది, శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌తో అమల్గామేట్ చేయబడినది, తరువాత తేది.13.11.2022నాటి ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ ద్వారా శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరును (శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది), ఇండియన్ కంపెనీస్ యాక్ట్ 1956 కింద ఓ కార్పొరేట్ బాడీగా మరియు ఓ కంపెనీగా రిజిస్టర్ చేయబడినది, నాన్ బ్యాంకింగ్ ఆర్థిక కార్యకలాపాలు నిర్వహిస్తున్నది, దాని రిజిస్టర్డ్ ఆఫీస్ :శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 మరియు దాని అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ : 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం.క్యూ2, ఆరం క్యూపార్క్, జెన్ 4/1, టిటిసి, థాణె బేలాపూర్ రోడ్డు, ఘన్‌సోలి, నవి ముంబయి-400710., **దోర్ నెం. 5-4-87 & 88, 2వ అంతస్తు, హరిదీప్ సిల్క్ పక్కన, ప్రకాశం బజార్, నల్గొండ-508001.**, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 (చెప్పబడిన చట్టం) క్రింద & సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, దిగువ పేర్కొన్న వివరాలతో రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేశారు. క్రింద టేబుల్‌లో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలిందిగా చెప్పబడిన డిమాండ్ నోటీసులలో తెలపబడినది. బకాయి ఉన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో రుణగ్రహీత విఫలమయ్యారు. ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, దిగువ పేర్కొన్న సంతకందారు చెప్పబడిన యాక్ట్‌లోని సెక్షన్ 13(4) యొక్క చెప్పబడిన రూల్స్ యొక్క రూల్ 8తో చదవదగిన ప్రకారం అతడు/ఆమెకు సంక్రమించిన అధికారాలకు అనుగుణంగా దిగువ పేర్కొన్న ఆస్తిని **22-02-2025**న తమ **స్వాధీనంలోకి** తీసుకున్నారు.

రుణగ్రహీత పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం బాకీపడిన మొత్తం
1) ఎడుల్ల అరుణాకర్‌రెడ్డి, తండ్రి: శ్రీనివాస్‌రెడ్డి, వయసు: 52 ఏళ్లు, వ